


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 28 నవంబర్ 2025


పేజీలు 10





# సూక్ష్మనీటి సాగుపథకానికి ప్రభుత్వం పెద్దపీట

తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి

అధిక లాభాలు ఘటిస్తున్న రైతాంగం





**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాన్ని ఆదుకొని వారిని ఆర్థికంగా ఎదగడం కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అవలంబిస్తోంది. అందులో ప్రధానంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడితో రాబడి కూడా అధికంగా ఉండే విధంగా సూక్ష్మ నీటి సాగు పథకాన్ని అమలుపరిచి ఆ పథకానికి పెద్దపీట వేసి తక్కువ సాగు నీటిని ఉపయోగించి ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేసి సాధారణ దిగుబడి కంటే ఎక్కువ దిగుబడిని పెంచే విధంగా ప్రోత్సహిస్తూ రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు తమ పంట దిగుబడిలో విద్యుత్ తోపాటు ఎరువుల వినియోగాన్ని సైతం తగ్గించుకోవచ్చు. ఈ సూక్ష్మ నీటి పథకం ద్వారా ఉద్యాన, వ్యవసాయ, చెఱకు, మల్బరీ మరియు పశుగ్రాస పంటలకు నీటి వసతి గల అందరు రైతులకు 100 శాతము మైక్రో ఇరిగేషన్ అమలు లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక అమలును అమలు చేస్తోంది ప్రభుత్వం. 5 ఎకరములలోపల ఉన్న సన్న,చిన్నకారు యస్.సి, యస్.టి. రైతులకు 100 శాతం రాయితీతో ఇతర రైతులకు 90 శాతం రాయితీతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.2.18 లక్షలు రాయితీ ద్వారా ఇస్తుండగా, 5 ఎకరముల నుండి 10 ఎకరములు ఉన్న రైతులకు మిగతా 4లో..



## శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు–తిరుపతి ప్యాసింజర్, గూడూరు–తిరుపతి ప్యాసింజర్, చెన్నై–రేణిగుంట–నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని వాటిని తిరిగి పునరుద్ధరించాలని స్థానిక నాయకులు, ప్రయాణికులు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్లాట్ల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



5 లో



8 లో

## మామండూరు పరిధిలో ఎర్రచందనం దుంగలు స్వాధీనం





## యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా లోని కలెక్టరేట్ నందు పి జి ఆర్ ఎస్ హాల్ నందు సమగ్ర శిక్ష అభియాన్ పై యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫార్ లాబి ఎన్ ఫోర్సు మెంట్ పై ఈగల్ రివ్యూ మీటింగ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 5లో..

# మురుగుకాలువల్లో చెత్త తొలగించండి

ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో ఎక్కడా మురుగునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో చెత్త, మట్టి తొలగించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం 19వ వార్డు లోని దుర్గానగర్, శేషాద్రి నగర్, పోలీస్ క్వార్టర్స్, జడ్జిల క్వార్టర్స్ లలో కార్పొరేటర్ ఆరని సంధ్య, అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ చేశారు. మీ ఇంటికి చెత్త బండి వస్తోందా? కాలువలు శుభ్రం చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడా మురుగునీరు రోడ్లపైకి రాకుండా చెత్త, మట్టి తొలగించాలని, అక్కడక్కడా పాడైపోయిన మురుగు కాలువలు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న గడ్డి, ముళ్ల కంపలను తొలగించాలని తెలిపారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయడం వలన మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని, కావున మీ ఇంటికి వద్దకు వచ్చే మా సిబ్బందికి చెత్త ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, ఏసిపి మధు, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ విప్ ఆది శ్రీనివాస్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వనమల దిన్నే క్రాస్ వద్ద గురువారం కర్ణాటక కు చెందిన 120 ప్యాకెట్ల మద్యం ను రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తుండగా వారిని ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్లకు పంపుతున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అభినందనలు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విజయవాడ జోన్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించిన జి.రాజేంద్రను గురువారం ఆయన కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి–3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్, అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ..ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నింద్ర మండలానికి చెందిన జి.రామచంద్రయ్య,చెంగమ్మల కుమారుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్ర అన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నగిరి, రేణిగుంట తదితర ప్రాంతాల్లో ఆయన తన విధులను విజయవంతంగా నిర్వహించారన్నారు. నేడు పదోన్నతి పొంది సీఈ జోన్ విజయవాడలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు.

## సీపీకి రాజీనామా, బిజెపిలో చేరిన లోకేష్ యాదవ్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** శ్రీకాళహస్తి పట్టణం వైసీపీ నేత ఈ లోకేష్ యాదవ్ వైయస్సార్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీలో గుర్తింపు లేదని, కష్టపడి పని చేసిన ఫలితం లేదని తెలిపారు. బిజెపి నేత కోల ఆనంద్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఫోటో బిజెపి కండువా గొప్పకున్న లోకేష్

## రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షించిన కమిషనర్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలో జరుగు తున్న పలమనేరు రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ గురువారం పర్యవేక్షించారు. నగరంలో రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని ఉద్దేశంతో.. కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం రోడ్డు విస్తరణ పనులను పూజ చేసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పనులను వేగంగా చేపట్టాలని, దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల రోడ్డు విస్తరణకు అవసరమైన మేర స్థలాన్ని గుర్తించి మార్కింగ్ చేయాలన్నారు. ఇప్పటికే మార్కింగ్ చేసిన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలకు సంబంధించి ప్రహరీలను తొలగించే పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. గురువారం పశు వైద్యశాల, కణ్ణన్ కాలేజీలకు సంబంధించి ప్రహరీ తొలగించే పనులను పరిశీలించి, ప్రణాళిక శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇప్పటివరకు 810 మీటర్ల మేర ప్రహరీలను తొలగించినట్లు ఏసీపీ నాగేంద్ర వివరించారు. కార్యక్రమంలో ప్రణాళిక విభాగం అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో విద్దాత్ హోటల్ ప్రారంభించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలో నూతనంగా నిర్మించిన హోటల్ శ్రీ విద్దాత్‌ను గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి రిబ్బన్ కట్ చేసి శుభారంభం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సుధీర్ రెడ్డి హోటల్ యజమానులను ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం ప్రతిరోజూ వేలాది మంది భక్తులు పట్టణానికి తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు, స్థానికులకు రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించే విధంగా శ్రీవిద్దాత్ హోటల్ స్థాపన అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధి పథంలో ఎలా ముందుకు సాగుతుందో, మీ హోటల్ అభివృద్ధి చెందాలని, మంచి పేరుతో ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీకాళహస్తి స్వామి కటాక్షం ఎల్లప్పుడూ మీపై ఉండాలి" అని ఎమ్మెల్యే అన్నారు. ప్రారంభోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, హోటల్ యజమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో గురువారం ఘనంగా జరిగిన ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతులకు శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తన కుమార్తె ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ సారధ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని కోరారు. ప్రజాసేవలను విస్తృతం చేస్తూ, తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేసి, తమ అధినేత సీఎం చంద్రబాబునాయుడుతోపాటు ప్రజల మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కూరపాటి శంకర్ రెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి పంపించిన అభినందన

**సత్యవేడు మేజర్ న్యూస్:** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కేవీబీ పురం మండలం, అంజూరు గ్రామంలో పర్యటించిన సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు శ్రీనరసింహ యాదవ్. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి పంపించిన అభినందన లేఖలను స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో లాగా రైతులను దళారీల అక్రమాలు, దగా చేయడాలు వంటివి లేకుండా పారదర్శకంగా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుంది

## చిత్తూరు నగరంలో అభివృద్ధి వెలుగులు

సంతపేటలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే జి జే యం





**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరంలో అభివృద్ధి వెలుగులు నింపుతున్నామని.. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. గురువారం రాత్రి చిత్తూరు నగర పరిధిలో కాణిపాకం రోడ్డులో సంతపేట విజయలక్ష్మి కాలనీ నుండి బైపాస్ కూడలి వరకు రూ.78.55 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళ్లి బైపాస్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో చిత్తూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే పనులు ప్రారంభించామన్నారు. ప్రజల కనీస అవసరాలు అయినా రోడ్లు, కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేస్తూనే.. నగర భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, నాయకులు వెంకటేష్ యాదవ్, కాజూరు బాలాజీ, తెదేపా నగర, అనుబంధ కమిటీల సభ్యులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిటిషనర్ల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం : నగరి ఆర్డీవో

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పీజీఆర్ఎస్ కింద ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఉంచుకున్న అర్జీలను సత్వరమే పరిష్కరించి వారికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నగరి ఆర్డీఓ డాక్టర్ అనుపమ తెలియజేశారు. ఈ మేరకు ఆర్డీఓ కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం విచ్చేసి పి జె ఆర్ ఎస్ పిటీషనర్లతో చర్చించి వారి సమస్యలను తెలుసుకుని రికార్డులను పరిశీలించి రికార్డుల మేరకు వారికి తగు న్యాయం చేస్తామని తెలియజేశారు. పి జి ఆర్ ఎస్ కింద ఒకే వ్యక్తి ఫోన్ నెంబర్ పై అన్నూరు మరియు కేఎం పురం



లెక్కదాకల భూములకు సంబంధించి 29 మంది దరఖాస్తు చేసుకున్నారు. పిటిషనర్ల దరఖాస్తుల ను పరిశీలించి ఫోన్ చేస్తే ఒకే వ్యక్తి ఫోన్ నెం బర్ ఉన్నట్లు తెలియడంతో పిటీషనలతో పాటు ఫోన్ నెంబర్ గల వ్యక్తిని కూడా కార్యాలయానికి పిలిపించి ఆర్డిఓ విచారించి సమస్యలను ఎవరైతే తెలియజేస్తారో వారి నెంబర్లే పిటిషన్లు నమోదు చేయాలని ఇతర వ్యక్తుల ఫోన్ నెంబర్లు నమోదు చేయకూడదని పిటిషనర్లకు ఆర్డిఓ సూచించారు. పిటిషనర్ల సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు తామంతా కృషి చేస్తున్నామని ఆర్డిఓ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు రీ సర్వేడిటీ స్వరూప రాణి సర్వేయర్ మార్కండేయ ఆర్ఐ నరసింహులు వీఆర్వో మోహన విలేజ్ సర్వేయర్లు నేతాజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలని వెదురు కుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం కోరారు.




గురువారం వెదురు కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సంఘమిత్రాలు, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు,థీమ్5 పరిశుభ్రమైన, పచ్చని గ్రామం అంశానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నిర్వహణ, పరిశుభ్రత, వ్యర్థాల తగ్గింపు, పచ్చదనాన్ని పెంచడం ద్వారా ఆరోగ్యం, నీటి సంరక్షణ, పర్యావరణం మెరుగుపరచడం. పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడం లాంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కుమార్, చిన్నబ్బ రెడ్డి, బాబు, సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ కళా కేంద్రంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రుత్వ శాఖ ఆదేశాల మేరకు గురువారం తిరుచానూరులోని ఇందిరాగాంధీ రాష్ట్రీయ కళా కేంద్రంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి



నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, పద్మావతి మహిళా వర్సిటీ విసి ఉమ, డాక్టర్ కె.టి.వి. రాఘవన్, డైరెక్టర్ ప్రొ.సి,వాణి హాజరై సన్నిధిలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో రాజ్యాంగ రూపకల్పన సభలోని 15 మంది ప్రముఖ మహిళల చిత్రమాలికను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల మేధోపరమైనసృజనాత్మక కృషిని గుర్తించే ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సామరస్యాన్ని సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహిస్తాయన్నారు. అమ్ము స్వామినాథన్, యానీ మస్కరేన్, బేగం ఖుద్సియా అయాజ్ రసూల్, డాక్టర్, దక్షాయణి వేలాయుధన్, జి. దుర్గాబాయి దేశ్ ముఖ్, హన్స మెహతా, కమలా చౌదరి, లీలా రాయ్, మాలతి చౌదరి, పుర్ణిమా బెనర్జీ, రాజకుమారి అమృత్ కౌర్, రేణుకా రాయ్, సరోజినీ నాయుడు, సుచేతా కృపలాని మరియు విజయలక్ష్మి పండిట్ వంటి 15 మంది ప్రముఖ మహిళల జీవితాలు, వారసత్వాన్ని వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణ చరిత్రను ప్రస్తావించారు. నాయకత్వం, సృజనాత్మకత, దేశ నిర్మాణంలో మహిళల పాత్ర పై అవగాహనను ఇది విస్తరుస్తుందని వివరించారు.

## ఎట్టకేలకు స్పాట్ పీజీ అడ్మిషన్లకు అనుమతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో పలు పీజీ కోర్సులల్లో మిగిలి ఉన్న సీట్లకు పేమెంట్ అండ్ స్పాన్సర్ క్యాటగిరీ పేరుతో స్పాట్ అడ్మిషన్లకు ఉన్నత విద్యామండలి ఎట్టకేలకు అనుమతినిచ్చింది. దీంతో ఎస్వీయూ అధికారులు పీజీ పేమెంట్ అండ్ స్పాన్సర్డ్ కేటగిరి అడ్మిషన్స్ కొరకు పీజీ సెట్ -2025లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పించేందుకు వచ్చే నెల ఒకటో తేదీన స్పాట్



అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు రిజిస్ట్రార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కేటగిరీ కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు వర్తించవని తెలియజేశారు. ఆసక్తి అర్హత గల విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తేదీన వర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 0877-2248589 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## నియోజకవర్గ ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించిన సైనికుడు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** జీడీ నెల్లూరు నియోజకవర్గ పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఇన్చార్జి మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లక్ష ఇల్లు నిర్మించిన భవన నిర్మాణ కార్మికుడికి (బండి రేవు



కాలని వాసి నాగరాజు) విపరీతమైన డయాబెటిస్‌తో బాధపడుతున్న నిరుపేదకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయం. అద్భుతమైన చదువుతోపాటు, క్రీడలలో రాణిస్తున్న జడ్పీ హైస్కూల్ డిఎం పురానికి 200 మీటర్లు డ్రైన్, మంచి ప్లే గ్రౌండ్ నిర్వహణ. ఒక మహిళ రైతుకు కరెంటు సర్వీసు పునరుద్ధరణ. కార్వేటి నగరం. పంచాయితీ, మరియు మండలంలోని నిరుద్యోగ మహిళలకు త్వరలో ఇండస్ట్రీ ఏర్పాటు.అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్వేటి నగరం డైట్ కాలేజీకి రెండు కల్వర్టు ఏర్పాటు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ తిరుపతి కొదండరామ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ట్రాఫిక్ నిర్వహణ, హెల్మెట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా లైన్ల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు ఈ రోజు ఉదయం అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థులు రోడ్లపై నడుస్తున్నప్పుడు పాటించాల్సిన రక్షణ సూచనలు, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడకం గురించి ట్రాఫిక్ సిబ్బందితో కలిసి స్పష్టమైన వివరణలు అందించారు.జిల్లా ఎస్పీ సందేశంఇస్తూ రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత. చిన్నపిల్లల్లోనే ట్రాఫిక్ శిక్షణ పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. సురక్షితంగా ఉండటం అత్యంత ముఖ్యమైనది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ లు, స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కస్పా పద్మనాభంకు డాక్టరేట్

## - ఘనంగా సత్కరించిన రాయలసీమ రంగస్థలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మనాభ నేషనల్ అకాడమీ కార్యదర్శి, తిరుమల తిరుపతి టిఎన్టియుసి ప్రెసిడెంట్ కస్ప పద్మనాభంకు ఊటీలోని యాక్టింగ్ అండ్ కల్చరల్



ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ మేరకు గురువారం రాయలసీమ రంగస్థలి కళాకారులు కస్ప పద్మనాభంను ఘనంగా సత్కరించి అభినందించారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కస్ప పద్మనాభం ప్రతి యేడాది తన సొంత ఖర్చులతో బహుభాష నాటుకోత్సవాలను మూడు రోజులపాటు తిరుపతిలో అత్యంత వైభవంగా నిర్వహిస్తూ కళా రంగానికి విశేష సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన కళా సేవను గుర్తించిన పీస్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ చేయడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కళాకారులు కేఎన్ రాజా, లోక ప్రభాకర్ నాయుడు, అరుణ్ రాయల్, బ్రహ్మానంద రెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, అన్నారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మేకల గంగయ్య, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## "దిశ" హత్యాచార కేసును సిబిఐ విచారణ చేయాలి..

### న్యాయవాది విజయ్ కిరణ్ డిమాండ్

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి దిశా హత్యాచారం అత్యాచారం కేసు పై సిబిఐ విచారణ లేదా న్యాయ విచారణ చేయాలని తిరుపతికి చెందిన న్యాయవాది విజయ్ కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం



స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆరేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు (నవంబర్ 27వ తేదీన) "దిశా" అనే యువతి హత్యాచారానికి గురైందన్నారు. ఈ కేసులో తెలంగాణ పోలీస్ ఇన్వెస్టిగేషన్ అధికారుల పాత్ర మొదటి నుంచి అనుమానాస్పదంగా ఉందని కోర్టుకు సాక్షాదారాలు సమర్పించడంలో పోలీసుల ఆలస్యానికి గల కారణాలేమిటి వారి నిర్లక్ష్యమా లేదంటే ఉద్దేశపూర్వకంగానే కేసును తొక్కి పెట్టారా? అందుకే దిశా హత్యాచారం కేసును సిబిఐ లేదా న్యాయ విచారణ చేయాలని విజయ కిరణ్ తెలిపారు.

# ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ప్రమాదం

**- ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన..**
**- చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ..**

**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తూ, రవాణా వ్యవస్థను మరింత సురక్షితంగా మార్చేందుకు ట్రాఫిక్ శాఖ విస్తృత చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, సబ్-డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్ పర్యవేక్షణలో గురువారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు తరచుగా చేసే తప్పిదాలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని, వేగాన్ని నియంత్రణలో ఉంచి రహదారి పరిస్థితులను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే





జరిమానాలు, కేసులు, అవసరమైతే లైసెన్స్ రద్దు చేయడం వరకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. చిత్తూరు పట్టణ రవాణా వ్యవస్థను సురక్షితంగా, సజావుగా మార్చే పనిలో ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో సహకరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

# సూక్ష్మ నీటి సాగు పథకానికి ప్రభుత్వం పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

90 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.3.46 లక్షలు కాగా 10 ఎకరములకు పైబడి ఉన్న రైతులకు 50 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.4.00 లక్షల రాయితీతో 12.50 ఎకరముల వరకు బిందు సేద్య పరికరములు అందిస్తోంది. అలాగే స్ప్రింక్లర్ పరికరములు 50 శాతం రాయితీతో అందరు రైతులకు ఏర్పాటు చేయడం జరుగుతోంది. చిత్తూరు జిల్లా పరిధిలోని రామకుప్పం మండలం కంచన బల్ల గ్రామానికి చెందిన రైతు టి.నరేంద్ర తన పూర్వీకుల కాలం నుంచి వ్యవసాయాధారితంగా జీవనం కొనసాగిస్తున్నానని, తనకు మూడుఎకరాల భూమి ఉందన్నారు. గతంలో తన వ్యవసాయ భూమిలో రసాయన సహిత వ్యవసాయం చేస్తున్నానని అందుకు గానూ పంట సాగుకు రసాయనాలు కొనుగోలు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనేవాడినన్నారు. అంతేకాకుండా రసాయనాలు వాడడం ద్వారా భూసారం తగ్గడం, అధిక దిగుబడులు రాకుండా తీవ్రమైన నష్టాలను చవిచూశానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం మెరుగు పరచడం కొరకు రైతులకు గుంటూరు నందు సేంద్రీయ వ్యవసాయ పద్దతుల నిర్వహణపై ట్రైనింగ్‌లో భాగంగా ఉత్పత్తి, ఆరోగ్య మెరుగుదల, అధిక లాభాలు వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలియ జేయడంతో తాను ప్రస్తుతం సేంద్రియ పద్ధతి ద్వారా కాకర పంటను పండిస్తున్నానని, ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రెండు ఎకరాలకు పందిరి సాగుకు రెండు లక్షల రూపాయలు రుణాన్ని సబ్సిడీ రూపంలో అందించామన్నారు. అలాగే కాకరనార్లకు సంబంధించి





మూడు ఎకరాలకు మొత్తం 6 వేల మొక్కలను సబ్సిడీ రూపంలో అందించారని తద్వారా తాను ప్రభుత్వ ప్రోత్సాహంతో 32 టన్నులు పంట పండించడం జరిగిందని, తద్వారా చేతికందిన పంటను తాను ఇలాంటి ఇబ్బంది ఎదుర్కోకుండా తన పంటను బెంగళూరుకు చెందిన ప్రైవేట్ కంపెనీ ద్వారా ఒప్పంద ప్రాతిపదికన కొనుగోలు చేయించే విధంగా ప్రభుత్వ ఉద్యాన శాఖ సహకరించడంతో ద్వారా కిలో ధర రూ.32 నిర్ణయించారని తద్వారా తాను పెట్టిన పెట్టుబడి ఖర్చులు పోను దాదాపుగా రూ.5లక్షలు లాభం పొందాననిఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల శ్రేయస్సు కోరకు ఎంతో కృషితో అనేక పథకాలు, ఋణాలు, సబ్సిడీలు అందించి రైతులను అభివృద్ధి పథంలో నడిపే విధంగా చేస్తుందని అందుకు గాను ప్రభుత్వానికి తన ధన్యవాదములు తెలిపారు.

# చిత్తూరు నుంచి ఢిల్లీ దాకా

## జాతీయ మీడియా చర్చా వేదికల్లో టీడీపీ తరఫున తనదైన ముద్ర వేసిన వరుణ్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువనేత , తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ తన అద్భుత ప్రతిభతో జాతీయ మీడియా వేదికలో పాల్గొని రానిస్తున్నారు. 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ అధికారంలో వచ్చినప్పటి నుండి తనకున్న బహుభాషా ప్రతిభతో దేశంలో వివిధ జాతీయ మీడియా ఛానెళ్ల ఆధ్వరంలో నిర్వహిస్తున్న చర్చ కార్యక్రమాల్లో టిడిపి పార్టీ గొంతును రాష్ట్ర అభివృద్ధిని అనర్గళంగా వినిపిస్తున్నారు.ఆరుభాషల్లో ప్రావీణ్యం ఉన్న వరుణ్ కుమార్ ప్రసంగాలకి మంచి గుర్తింపు లభించింది. ఢిల్లీ వేదికగా నిర్వహిస్తున్న కార్యకలాపాలలో సిఎన్ ఎన్, టైమ్స్ నౌ, న్యూస్ఎక్స్ వంటి దిగ్గజ మీడియా సంస్థల లో వరుణ్ ఇప్పటివరకు డజనుకు పైగా పలు సార్లు పాల్గొని తన సత్తా చాటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో వరుణ్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటారని పలువురు భావిస్తున్నారూ. అయితే విద్యార్థి దశ నుంచి రాజకీయ నేపద్యం ఉండడతో, స్వతహాగా మంచి విద్యభ్యాసం కలిగి ఉండడం వల్ల వరుణ్ మంచి వక్తగా పేరుగాంచారు. చిత్తూరు పట్టణంలో నుండి



ప్రారంభించన తన రాజకీయ ప్రస్థానం జాతీయ స్థాయికి చేరుకుంది. ఇలాంటివి చెయ్యడం నియోజకవర్గం చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు. వరుణ్ ప్రావీణ్యాన్ని చిత్తూరు లోని టిడిపి పార్టీ వర్గాలు కొనియాడుతున్నారు . జిల్లాలో టిడిపి పార్టీ మనిషిగా తప్ప వేరే ఏ నాయకుడికి వర్గానికి చెందని వ్యక్తిగా వరుణ్‌కి మంచి పేరు ఉంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రత్యర్ధి వైకాపా పార్టీ అభ్యర్థిపై వరుణ్ నిర్వహించిన పత్రిక సమావేశం రాష్ట్ర స్థాయిలో తీవ్ర సంచలనం రేపింది. ఆ ప్రభావం అన్నల గెలుపులో అత్యంత కీలకంగా మారడంలో వరుణ్‌కి మంచి గుర్తింపు లభించింది. ప్రతిపక్షంలో ఉండగా జే బ్రాండ్స్‌లో ఉన్న కల్తీ మద్యంలోని హానికర రసాయనాలపై వరుణ్ శాస్త్రీయంగా ఆధారాలతో నిర్వహించిన పత్రికా సమావేశం పెను సంచలనంగా మారి అప్పటి ప్రభుత్వ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీసింది. వరుణ్‌కు మరిన్ని అవకాశాలు రావాలని, ఆయన టిడిపి పార్టీ వాణిని మరింత బలోపేతం చేసే విధంగా మంచి భవిష్యత్ ఉండాలని ఆయన అభిమానులు, ప్రజలు, పార్టీ శ్రేణులు ఆశిస్తున్నారు.

# రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడుంటుంది పీఏసిఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్

## యూరియా పంపిణీని పరిశీలించిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** రైతు ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఎరువులు, ముఖ్యంగా యూరియా, పంటల పెరుగుదలకు కీలక పాత్ర పోషిస్తాయి. రైతులు అవసరమైన సమయానికి యూరియా అందుకోవడం అంటే పంటల అభివృద్ధికి, ఉత్పత్తి పెరుగుదలకు ఒక పెద్ద అడుగు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున యూరియా పంపిణీ జరగడం రైతులలో కొంత ఆనందాన్ని కలిగించింది. యూరియా అందుకున్న రైతులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, రైతులకు సమయానుకూల సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్న ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా



మరొకసారి రైతులపక్షాన నిలిచింది.రైతుల అవసరాలు, సమస్యలను తెలుసుకుని, పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా కదూరు పిఏసిఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైతు సమస్యలను దగ్గరగా గమనించి, వాటి పరిష్కారంపై దృష్టి సారించడం ఆయన సేవా భావాన్ని ప్రతిబింబిస్తోంది. అదేవిధంగా, డీవీఎంసీ మెంబెర్ గుత్తిత్యాగరాజు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతు ధైర్యంగా నిలబడితేనే గ్రామం ఎదుగుతుందని, వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వ్యవసాయ వృద్ధికి బాటలు వేస్తుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతుల చేతికి శక్తినిస్తాయి, పంటలకు ఊపునిస్తాయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి తోడ్పడాలని రైతులు ఆకాంక్షించారు.

# శ్రీవారి లడ్డు కల్తీలో మరో అరెస్ట్... ఆలయ ఈఈ సుబ్రమణ్యం అరెస్ట్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల కల్తీ నెయ్యి కేసులో విచారణ కొనసాగుతున్న సమయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోమరొకరు అరెస్ట్ అయ్యారు. గతంలో టీటీడీమార్కెటింగ్ జీఎంగా ప్రస్తుత ఆలయ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్‌గా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను పోలీసులు అరెస్ట్ చేశారు. సుబ్రమణ్యంను అదుపులోకి తీసుకున్న పోలీసులు తిరుపతి రుయాఆస్పత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. సుబ్రమణ్యం అరెస్ట్‌తో ఈ కేసులో అరెస్ట్‌లసంఖ్య 10కిచేరింది. వైసీపీ హయాంలో తిరుమలలో లడ్డూ తయారీలో కల్తీకి పాల్పడ్డారన్న ఆరోపణలు తలెత్తిన విషయం అందరికీ తెలిసిందే. 2019 - 2024 మధ్య 20.01 కోట్ల వేంకటేశ్వరస్వామి లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సిట్ విచారణలో తేలింది. మొత్తం 48.76 కోట్ల లడ్డూలను తయారు చేయగా ఆ లడ్డూల్లో 40 శాతం పామాయిల్, పామ్‌కెర్నల్ ఆయిల్‌తో పాటూ ఇతర రసాయనాలతో తయారు చేశారనినిర్ధారణ అయింది. టీటీడీలోని అప్పటి ధర్మకర్తల మండలి నెయ్యి సరఫరా కోసం.. ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ, తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ, తిరుపతి జిల్లా పునబాకలోని వైష్ణవి డెయిరీతో పాటూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాల్‌గంగ డెయిరీలకు రూ.250 కోట్లు చెల్లించింది. ఈ డెయిరీల నుంచి మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేశారు. అయితే ఇందులో 68 లక్షల కిలోలు కల్తీ నెయ్యి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో రోజూ సుమారు 4 లక్షల లడ్డూలు తయారు చేస్తుంటారు. దీనికోసం 12 నుంచి 13 వేల కిలోల నెయ్యిని వాడాల్సి వస్తుంటుంది. కల్తీ నెయ్యి కేసులో సిట్ అధికారులు ఇటీవల టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నించిన విషం తెలిసిందే. హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసంలో అధికారులు విచారణ చేశారు. అలాగే ఈ కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్నను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

# శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ 50 కోట్లుతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనులు పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం.28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. రైల్వే స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్ బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయం ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయంసేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న



గుంటూరు తిరుపతి ప్యాసింజర్, గూడూరు తిరుపతి ప్యాసింజర్, చెన్నై రేణిగుంట నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని సంబంధిత స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట గూడూరు, గూడూరు రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ప్లాట్ల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలి: జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ ప్రక్రియ చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, తుడా ఈఈ రవీంద్రనాధ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 26 వార్డుల్లో కూడా వైసీపీని గెలిపించుకుంటాం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి, కౌన్సిలర్ మండి సుధా, టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ పలమనేరులో తిరిగి 26 వార్డుల్లో కూడా వైసిపి వాళ్లను గెలిపించుకొని తిరిగి జండా ఎగురువేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి, కౌన్సిలర్ మండి సుధా మాట్లాడుతూ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సమావేశానికి రాలేకపోయామని తెలిపారు. దేవుడు మీకు అవకాశాన్ని ఇచ్చాడు కాబట్టి అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మదనపల్లి రోడ్‌లో మద్యం ఏరులై పారుతుంది అన్నారు. లాటరీ టికెట్లు జరుగుతుందన్నారు. వైసీపీలో అభివృద్ధి జరిగిందా? కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందా? మేము చర్చలకు సిద్ధమని తెలిపారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, మండిసుధ, మురళీకృష్ణ, శ్యాంసుందర్ రాజ్, ఎస్ కె ఎస్ జాఫర్, కోదండ రామయ్య, రవి, క్యాడీఎస్ రాజేష్, రహీమ్ ఖాన్, నరేష్, నాగరాజ్, హేమంత్, రమేష్ రెడ్డి, షరీఫ్ష, షబీర్, హైదర్, శ్యామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బాల్య వివాహాలు నిర్మూలనకు పూర్తి మద్దతు

## శ్రీకాళహస్తి కమిషనర్ భవాని ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, ప్రగతి సంస్థ కలిసి బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కె.వి.బి.పురం మండలాల్లో 50 గ్రామాలలో గ్రామస్థులు, కులపెద్దలు, మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, టీచర్లు, పిల్లలు అందరూ చేతులు జోడించి, తిరుపతి జిల్లా బాల్ వివాహ్ ముక్త్ భారత్‌కు స్వాగతం పలికేందుకు ర్యాలీలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. సిడిపిఓ శాంతిదుర్గ మాట్లాడుతూ ఈ 100 రోజుల కార్యాచరణ దేశ భవిష్యత్తును మార్చే శక్తి కలిగి ఉంది. ప్రభుత్వం, చట్ట అమలు సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సమాజం ఒక శక్తివంతమైన కూటమిలా పనిచేస్తున్నారు. ఈ సమిష్టి సంకల్పంతో తిరుపతి జిల్లా ఒక సంవత్సరంలో బాల్య వివాహ రహిత జిల్లాగా మారుతుందని మాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అధితిగా విచ్చేసిన శ్రీకాళహస్తి పట్టణ కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా చైల్డ్ వంద రోజులు క్యాంపైని ఉద్దేశించి బాల్య వివాహాల వలన ఆడపిల్లలకు జరిగేటువంటి నష్టాలను గురించి వివరిస్తూ, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కర్తలు బాల్య వివాహాలు గురించి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. బాల్య వివాహాలను నివారించడానికి కృషి చేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి ఆయన అభినంది, బాల్య వివాహాలను ఆపడానికి కావలసినటువంటి ఎటువంటి సహకారమైనా వారు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రగతి సంస్థ జిల్లా సమన్వయకర్త ఎం. రాజా రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాల్య వివాహ నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 100 రోజులు ధృడ కార్యాచరణ ప్రణాళికకు తోడుగా, ప్రగతి సంస్థ బాల్య వివాహ నివారించడానికి పనిచేస్తుంది. బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం అమలు ప్రారంభమై ఏడాది పూర్తి అయిన సందర్భంలో, ప్రగతి సంస్థ జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలు, గ్రామాలు కమ్యూనిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. బాల్య వివాహ నిషేధ చట్టం పిసిఎంఏపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహంలో పాలుపంచుకునే కేటరర్లు, టెంట్ హౌసులు, ధర్మగురువులు వంటి వారందరికీ శిక్షలు ఉండనున్నాయని వివరించారు. అనంతరం బాల్య వివాహాలకు సంబంధించి పోస్టర్ని ఆవిష్కరించి, కొవ్వొత్తులతో ప్రదర్శనతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలయ్య, భారతి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, చందమామల కోటయ్య, ఐసిడిఎస్ సూపెర్వైసోర్స్, సూపర్ డిడి మొదలగున వారు బాల్యవివాహాల గురించి వివరిస్తూ వారి యొక్క అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఐసిడిఎస్ శాంతి దుర్గ, ప్రగతి తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ రాజా రెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మోహన్ బాబు, లత, అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడి వర్కర్స్, మహిళా పోలీసులు, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నసారు.

# యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

క్లస్టర్ స్థాయిలో ఆర్డీవోలు, డీఎస్పీలు ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నందు మాదక ద్రవ్య రహితంపై విస్తృతంగా అవగాహన



కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ను డ్రగ్స్ కు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కాలేజీలు, కళాశాలలో యువత మత్తు పదార్ధాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్ట పరమైన అనేక సమస్యల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాల ద్వారా వివరించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలను కూడా ఇందులో భాగ స్వామ్యం చేయాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంఈఓలు, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని డిఈఓని ఆదేశించారు. పాఠశాలలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పరచి పిల్లల ప్రవర్తన గురించి కౌన్సిలింగ్ ఇవ్వవలెనని తెలియజేశారు. డ్రగ్స్ గుర్తించి తెలియజేసిన వారికి రూ. 25వేలు నగదు బహుమతి ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు దారివివరాలను గోప్యంగాఉంచుతామన్నారు. అనంతరం ఎస్పి మాటాడుతూ మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలను నివారించడానికి ముందస్తు పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాల అవసరాలను వివరించారు. ముఖ్యంగా పాఠశాలల్లో, హైస్కూల్లో మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందేలా చూసుకోవడానికి, అధికనిఘా ఉండేలా చూస్తామన్నారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఏవైనా సంఘటనలను ఆలస్యం చేయకుండా తెలుపాలన్నారు. ఇటువంటి విషయాలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయన్నారు. డ్రగ్స్ నివారణ సమాచారం కొరకు ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972, 8977781972కు కాల్ చేసి సమాచారం అందించవచ్చునని సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కలెక్టర్ చేతుల మీదుగా వివిధ నియోజకవర్గాల నుండి జిల్లా స్థాయి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షాఅభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి,అన్ని మండలాల ఎంఈఓలు, జిల్లాలోని క్లస్టర్ హెడ్మాస్టర్లకు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చింది: ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు గురువారం రామచంద్రపురం మండలంలోని కట్టకిద్ద వెంకటాపురంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి – సంక్షేమంతో పాటుగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేర్చిందన్నారు. రైతులను ఆదుకునే దిశగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు అందులో భాగంగానే రామచంద్రాపురం మండలం కే.కే.విపురం పంచాయతీలో అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు మండలంలో 4307 మంది రైతులు 2 కోట్ల 91 లక్షల రూపాయలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందేలా చూస్తున్నామన్నారు అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులైన రైతుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గూర్చి వివరించారు కే.కే.వి పురం పంచాయతీలో ఉన్న బీసీ హాస్టల్‌ను గత వైసిపి ప్రభుత్వంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుమ్మలగుంట లోకి మార్చుకున్నరని తెలిపారు. గతంలోనే నేను కలెక్టర్‌కి రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు చేశాను. అయినప్పటికీ ఎవరు స్పందించలేదని వాపోయారు. ఇప్పుడు అదే బీసీ హాస్టల్‌ను, ఇదే పంచాయతీకి తేవడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. రామచంద్రాపురం మండల అధికారులు



తాసిల్దార్ మధుసూదన్‌రావు, ఎంపీడీఓ పులిరాం సింగ్, వ్యవసాయ అధికారి మమత, ఎస్ఐ భక్తవత్సలం, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, ఉమాపతినాయుడు, నీలకంఠ చౌదరి, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్ నాయుడు, సురేంద్ర నాయుడు, రావిళ్ల గిరిబాబు, జేడీ జగన్ రాయల్, జవ్వాది ప్రకాష్ యాదవ్, ముని రామిరెడ్డి, ధనుంజయ రెడ్డి, హరి , చిరంజీవి, రవి ,గిరిధర్ రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి గుంట గిరిజనులకు ఒక్కపూట అన్నదానం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పేదలకు తోడుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిఎంఆర్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఎస్కే రహంతుల్లా మండలంలోని కోటిగుంట గిరిజనులకు ఒక్క పూట అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దాతల సహకారంతో పేదవిద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సాయం, పేదల అభివృద్ధికి తోడుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కోటిగుంట పాఠశాల విద్యార్థులు, గిరిజనులకు దుబాయ్‌లో ఉంటున్న దాత విద్యాసాగర్ సహకారంతో 100మందికి పైగా బిర్యానీ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ,టిఎంఆర్ మేనేజర్ ఆశా శ్రీనివాసులు పాల్గొన్నారు.



## రత్నమ్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బిజెపి నేత అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ స్వర్గస్తులైనారు, ఈవార్త తెలుసుకొని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు పొట్లదుర్తిలో వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. రత్నమ్మ అంత్యక్రియల్లో పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.



## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కొదండరామ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులకు పోలీసు అధికారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ సంజీవ్‌కుమార్ హాజరై ట్రాఫిక్ నిర్వహణ, హెల్మెట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రాలైన్ల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్లపై నడుస్తున్నప్పుడు పాటించాల్సిన రక్షణ సూచనలు, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడకం గురించి ట్రాఫిక్ సిబ్బందితో కలిసి స్పష్టమైన వివరణలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం చెందిన రాజేశ్వరి జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బాలు స్వామి కుమార్తె రమ్య కుమారుడు గిరిధర్ వృద్ధాశ్రమం అన్నదానం, స్వీటు, పండ్లుపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.



## నెలవల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సంచికృష్ణయ్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి,మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు నాయుడుపేటలోని వారి నివాసం వద్ద నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశంపార్టీ నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. నెలవల సుబ్రహ్మణ్యంను శాలువాతో సత్కరించి వారి చేత కేక్ కట్ చేపించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

## పెరుమాళ్లపల్లిలో రైతన్నా మీకోసం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్లపల్లి గ్రామంలో రైతన్నా–మీకోసం కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం గురించి రైతులకు వివరించారు. వ్యవసాయంలో పంచ సూత్రాలు అయినటువంటి నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ప్రభుత్వ మద్దతు వంటి విషయాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని వనిత, టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ మురళి, చవటగుంట సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పశువైద్యాధికారి రాజేష్, సర్పంచులు బండి ఆనందరెడ్డి, శ్రీనాథరెడ్డి, స్థానిక నాయకులు వరప్రసాద్, నాగరాజు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఈనెల 28వ తేదీన నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో సూళ్లూరుపేట డా.ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. నాయుడుపేట మండల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని వారిసమస్యలను ఎమ్మెల్యే విజయశ్రీకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.



## గోపిశెట్టిపల్లి పంచాయతీలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్ ప్రధాన కార్యదర్శి రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డాక్టర్.వి.ఎం.థామస్ మేరకు కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ పరిధిలో అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న రూ.20వేలను వివరించి చెబుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గురించి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో,సింగిల్ విండో ప్రెసిడెంట్ జనార్ధన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర రెడ్డి, కృష్ణాపురం డ్యాం చైర్మన్ ముని కృష్ణయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, యూనిట్ ఇన్చార్జులు రాజా, సోమశేఖర్, సీనియర్ నాయకులు చంగల్ రాయులు, లక్ష్మణ రాజు, గోపాల్ రాజు, రవి రాజు, సురేష్, తంగవేలు, ఏకాంబరం, వడివేలు, అశోక్, మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, బూత్ కన్వీనర్ మురుగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, హార్టికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో సూక్ష్మ వ్యాధులు దూరం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. గురువారం వేంగమాంబ పురంగ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ రష్మిత మాట్లాడుత ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. వెంగమాంబపురం ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, కలయవాణి స్వర్ణ ఆ కలయివాని కర్లీనా, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.



## మహిళకు కరెంట్ షాక్

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువారం దుర్ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసుకు సమీపంలోని తననివాసంలో మిద్దెపై బట్టలు ఆరేస్తుండగా ప్రియాంక(డాక్టర్ విజయచందర్ భార్య) పొరపాటున 22 కేవీ విద్యుత్‌తీగను తాకినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఆమె చేతులు తీవ్రంగా కాలిపోయాయి. వెంటనే అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను స్థానికులు హుటాహుటిన తిరుపతి ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఇదే ప్రాంతంలో రెండు రోజుల క్రితం ఆరో తరగతి విద్యార్థి కూడా ఇలాంటి విద్యుత్ ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. వరుస ఘటనలతో ప్రాంత ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకరమైన 22 కేవీ లైన్‌ను మార్చే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థులకు అన్నదాన వితరణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని పనపాకం పంచాయితీ అరిగిలవారి పల్లికి చెందిన దలవాయి మునిరత్నం సంవత్సరీకరణ సందర్భంగా పనపాకం పేట మోడల్ ప్రాథమిక పాఠశాల, అరిగిలవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు అన్నదాన వితరణ(తిథి భోజనం) ఏర్పాటు చేశారు. అరిగిలవారిపల్లెకు చెందిన, మాజీ జూపార్క్ డైరెక్టర్ దలవాయి మణి యాదవ్ తండ్రిగారైన దలవాయి మునిరత్నం మృతి చెంది నేటికి 11నెల సందర్భంగా కుటుంబ సభ్యులు,అరిగెలవారిపల్లి,పనపాకం పేట లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులందరికీ భోజనము, స్వీటు,ఐ స్ క్రీమ్, అరటిపండులతో మంచి భోజనమును ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మునిరత్నం కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య,పనపాకం హై స్కూల్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు,రెడ్డప్ప రెడ్డి, సురేష్ యాదవ్,శేషాద్రి,పనపాకం పేట మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌యం సురేష్ బాబు, అరిగిలవారిపల్లె, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అనుసూయ పాల్గొన్నారు.



## హైకోర్టును ఆశ్రయించిన పరిశోధక విద్యార్థి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఇటీవల జరిగిన ర్యాగింగ్‌పై పోరాడిన విద్యార్థులపై పెట్టిన కేసు కొట్టివేయాలంటూ పరిశోధక విద్యార్థి అశోక్ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు యూనివర్సిటీ న్యాయ విభాగం మాజీ విద్యార్థి అడ్వకేట్ కప్పెర పవన్ కళ్యాణ్ ద్వారా హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా, హైకోర్టు విచారణ సందర్భంగా 'ప్రొఫెసరే ర్యాగింగ్ చేయమని ప్రోత్సహించడమేంటి? అని ప్రశ్నిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే "విద్యార్థులు ర్యాగింగ్ చేయడం దారుణం" అని వ్యాఖ్యానిస్తూ యూనివర్సిటీ అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి అశోక్ మాట్లాడుతూ సైకాలజీ విభాగంలో నెలక్రితం ఒక ప్రొఫెసర్ జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేయమని ప్రోత్సహించిన ఘటనపై అతనిని సస్పెండ్ చేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పోరాడాయని తెలిపారు. ఆ సంఘటన అనంతరం రెక్టర్ ఛాంబర్ లో పక్షపాత విచారణ జరుగుతుండగా అక్కడికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులపై సిబ్బంది దాడి చేసిన సమయంలో ఛాంబర్ తలుపులు అద్దాలు పగిలిపోయాయని చెప్పారు. ఈ విషయాన్ని అదునుగా తీసుకుని, క్యాంపస్ పోలీస్ స్టేషన్లో సెక్యూరిటీ ఆఫీసర్ మోహన్ నాయుడు విద్యార్థి సంఘాల నాయకులపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలలో పనిచేస్తున్న వారిపై వర్సిటీ అధికారులు నిరంతరం అణిచివేతకు దిగుతున్నారని. తోటి విద్యార్థులకు సమస్యలు వస్తే వాటిపై స్పందించడం మా బాధ్యతని, ఇలాంటి అక్రమ కేసులకు మేమెప్పుడూ భయపడమని, ఈ కేసు హైకోర్టులో న్యాయం జరిగి కొట్టివేయబడుతుందనే పూర్తి నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పు చేసిన అధికారులపై హైకోర్టు చర్యలు తీసుకుంటుందన్న ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు.



## మాజీ ఎంపి జన్మదిన వేడుకల్లో కిలారి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. మండలంలోని తల్వాయిపాడు గ్రామానికి చెందిన నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి సన్మానించి హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి



**కుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండలం, వీర్నమల గ్రామానికి చెందిన రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ భూపతి (40) బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. గురువారం ఆయన అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ వర్గాల మధ్య చేపట్టారు. భూపతి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యుడు కావడంతో ఆయన పార్థివదేహంపై పార్టీ జెండా కప్పి గౌరవం ఇచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూపతికి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఓనికార్పైన నాయకుడిని కోల్పోయిందని ఆవేదన చెందారు. ఆయన పార్టీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాపం తెలిపి పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. భూపతి అంత్యక్రియలలో నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

## తిరుమలలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో మతిస్థిమితం లేని వ్యక్తి పదునైన చాకుతో గొంతు కడుపు కోసుకొని ఆత్మహత్యకుపాల్పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. తిరుమల టుటౌన్ పిఎస్ సిఐ శ్రీరాముడు తెలిపిన వివరాల మేరకు గత కొంతకాలంగా తిరుమలలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తిని అకస్మాత్తుగా పదునైన చాకుతో తనను తానే తీవ్రంగా గాయపరచుకొని స్థానిక ఆర్బీ సెంటర్ వద్ద పడిపోయాడు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అంబులెన్స్‌లో అతడిని టీటీడీ అశ్విని ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతి లోని స్విమ్స్ అత్యవసర విభాగానికి తరలించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## దుకాణాల్లో తనిఖీలు.. నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో పలు దుకాణాల్లో నగర పాలక సంస్థ ఎంహెచ్వో డా.పి.లోకేష్, చిత్తూరు ఒకటవ పట్టణ సీఐ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులనునిల్వ చేసి అమ్ముతున్నారని సమాచారంపై గురువారం నగరంలోని చర్చివీధి, వేపమానువీధి, సామిరెడ్డి వీధిలో పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 83 బస్తాల నిషేదిత కూల్ లీప్ పొగాకు ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎంహెచ్వో తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## నవభారత్ సేవాసంఘం ధృవీకరణ పత్రాలు అందజేత




**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని నవభారత్ సేవా సమాజ్ సంస్థ, సెట్విన్ డిపార్ట్మెంట్ (ఏ.పిప్రభుత్వ యువజన వ్యవహారాలు) సహకారంతో తిరుపతిలోని పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ కాలనీలోని మహిళలకు ఆర్ట్, క్రాఫ్ట్, టైలరింగ్‌లో ఒక నెల ఉచిత నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాన్ని అందించారు. ముఖ్యఅతిథులుగా విభాగం తిరుపతి జిల్లా మేనేజర్ మోహన్‌కుమార్, నవభారత్ సేవాసమాజ్, జనరల్ సెక్రటరీ రహమతుల్లా షరీఫ్, బ్యాంక్ తిరుపతి బ్రాంచ్ మేనేజర్ జీవా హాజరై, ఒకనెల ఉచిత ఆర్ట్, క్రాఫ్ట్ టైలరింగ్ శిక్షణ పొందిన 50మహిళలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. విభాగం మేనేజర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ పేదరికానికి కారణంగా సాధారణ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిపోవడమేఅన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి పిల్లల గొప్ప చదువులు చదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పద్మ, ఎం.సుమలత సురేఖ అలేఖ్య, మౌనిక, నాగమణి, కల్పన, వివిధ ప్రాంతాల నుండి శిక్షణ పొందిన ఇతర మహిళలు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో ఎమ్మెల్యే అమర్

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి మండలంలోని వెంగంవారి పల్లె పంచాయతీ కేంద్రంలో గురువారం రైతన్న సేవలో కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ సొమ్ము రైతులకు చేరిందా అనే విషయాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం రైతులకు చేసిన మేలు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఆయన రైతులకు వివరించారు. అనంతరం రైతన్నలకు కరపత్రాలను అందించడంతో పాటు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాలను పలు రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఇక అదేవిధంగా వెంగంవారిపల్లిలో జరిగిన పలు గృహ ప్రవేశ కార్యక్రమాలలో ఆయన నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువన చంద్రగౌడ్, కస్టర్ ఇన్చార్జిలు మంజునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు నాయుడు, వాణిజ్యవిభాగపు రాష్ట్ర కార్యదర్శి పి.రఘు చంద్రగుప్త, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.సుబ్రహ్మణ్యం, మండల యువత అధ్యక్షులు రాజేష్, సింగల్‌విండో డైరెక్టర్ విశ్వనాథ్,యూనిట్ ఇన్చార్జిలు శేషు,శ్రీనివాస్ మూర్తి, సీనియర్ నాయకులు శంకరప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు, రమేష్‌రెడ్డి, విఎస్ఎస్ చైర్మన్ ప్రకాష్, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## 6 దశాబ్దాల రైతు నేస్తంగా ఏరీస్

### ఏరీస్‌తో అత్యధిక దిగుబడులు, లాభాలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఆరు దశాబ్దాల రైతు నేస్తంగా ఏరీస్ ఈ



ప్రాంతంలో ప్రసిద్ధి చెందింది. ఏరీస్ ఉత్పత్తుల వాడకంతో రైతాంగం లాభాలు, అత్యధిక పంట దిగుబడులు సాధిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.ముంబైకి చెందిన ఏరిస్ ఆగ్రోలిమిటెడ్ అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ సహకారంతో చిలేటెడ్ టెక్నాలజీతో భారతదేశంలో ఎగ్రోమిన్, చెలామిన్ ప్లాంటి న్యూట్రియంట్స్‌ను తయారు చేసి, రైతాంగ అభివృద్ధే ధ్యేయంగా ఏరీస్ పనిచేస్తోందన్నారు. ప్లంటోమైసిన్‌తో పాటు 179రకాల సూక్ష్మపోషక పదార్థాల ఉత్పత్తులను భారతదేశ రైతాంగానికి అందించి, అధిక దిగుబడులను సాధించి తద్వారా అధిక లాభాలతో రైతాంగంతో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు కూడా తెలిపారు. ఏరిస్‌ఆగ్రో లిమిటెడ్ రైతు సేవలో, రైతు మన్ననలతో 56సంవత్సరాలు పూర్తి చేసుకుని 57వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా ఆ సంస్థసౌత్ ఇండియా డైరెక్టర్,అడిషనల్ డైరెక్టర్ జయప్రదీప్ సుబ్రమణ్యం కంపెనీ ప్రతినిధులు నల్లమోతు వెంకట రత్నయ్య, జోనల్ సేల్స్ మేనేజర్ నల్లమోతు వేణు మాధవ్ ఆదేశాల మేరకు మండలంలోని కోగిలిలో రైతు సదస్సును గురువారం నిర్వహించారు.ఏరీస్ గ్రూప్‌లీడర్ సిహెచ్.మధు, రవీంద్ర ప్రసాద్, ఎస్కె అమానుల్లా, ఉదయ్, వై.నాగూరయ్య ఏరీస్ ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించారు.

## వ్యవసాయాన్ని లాభచాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -పిట్టి రవికుమార్

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తేదేపా పిట్టివానిపల్లి పంచాయితీ అధ్యక్షులు పిట్టి రవికుమార్ అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పిట్టివానిపల్లిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను వివరించారు. రైతన్నా -మీకోసం కరపత్రాలను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ తో కలిసి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



## గంగమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కల్లూరు గురవయ్య మాతృమూర్తి కల్లూరు గంగమ్మకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. గురువారం నాయుడుపేట మండలం కలిపేడు గ్రామంలోని కల్లూరు గురవయ్య నివాసంలో జరిగిన కల్లూరు గంగమ్మ ఉత్తరక్రియలు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఆయన గంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఉన్న నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, వైసీపీ నాయుడుపేట పట్టణఅధ్యక్షులు కలిపి మాధవరెడ్డి, నాయకులు గంగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కల్లూరు గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తిరూరల్ మండలం, ఏర్పేడు మండలం, రేణిగుంట మండలం, తొట్టంబేడు మండలాల్లో వివిధ ప్రజాసమస్యలు, ప్రజలు సమస్యలను నేరుగా వినేందుకు, వాటి పరిష్కారానికై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేయబడింది. శుక్రవారం ఉదయం9:30 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం పిఆర్ గెస్ట్‌హౌస్‌లో ఈ కార్యక్రమం నిర్వ హించనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ మండలాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం మార్గాలు చూపడం లక్ష్యంగా ఈ దర్బార్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి వెల్లడించారు.

## ఘనంగా మాజీఎంపీ నెలవల జన్మదిన వేడుకలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్యలు జన్మదిన శభాకాంక్షలు తెలియజేశారు. గురువారం నాయుడుపేటలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో జరిగిన ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. వారు నెలవల సుబ్రహ్మణ్యంకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రైతున్నలకు అండగా నిలుస్తోన్న కూటమి ప్రభుత్వం

**గత ప్రభుత్వం తప్పిదం.. ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందుల్లో పడ్డ రాష్ట్రం**

**రైతులను ఆదుకోవడం... ఏనుగుల దాడుల కట్టడికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి**

**అటవీ ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**పంట నష్ట పరిహార చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రైతన్నలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పలమనేరు అటవీ రేంజ్ పరిధిలోని వీ.కోట, బైరెడ్డిపల్లి గంగవరం, పలమనేరు రూరల్ మండలాలకు చెందిన అటవీ ప్రాంత గ్రామాల రైతులకు పంట నష్ట నివారణ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 92మంది రైతులకు రూ.9.60లక్షల చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తప్పిదం వల్ల ఆర్థిక విధ్వంసం జరిగి రాష్ట్రం ఇబ్బందుల్లో కూరుకు పోయిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రైతులకు సంబంధిం చిన అన్ని అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఆదుకుంటున్నద న్నారు. అందులో భాగంగా ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులకు మూడు నెలలలోనే పరిహారపు చెక్కులను అందించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదన్నారు. ఇక ఏనుగుల దాడులను నివారించేందుకు చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలను తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. అటవీ అధి



కారుల సలహాల మేరకు రైతులు ప్రత్యా మ్నాయ పంటలపై మొగ్గు చూపాలన్నారు. ఇలా ఉండగా పంటనష్టపరిహారం తక్షణం అందుతుండటంపై పలు రైతులు ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పరిహారపు చెక్కులు పంపిణీ కార్యక్రమం లో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, నాగరాజరెడ్డి, ఆర్బిసి కుట్టిల, సబ్ డీఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ నారా యణ, డిఆర్వో సలాఉద్దీన్, ఎఫ్ఎస్ఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న ఫోర్స్ వాహనం

**ఒకరు మృతి, మరొకరు తీవ్ర గాయాలు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** షేర్ ఆటోను ఫోర్స్ వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల పరిధిలో గురువారం చోటు చేసుకుంది. గుడిపాల ఎస్సై రామ్మోహన్ వివరాలు మేరకు మండల పరిధిలోని సీఎంసి ఆసుపత్రి వద్ద ఏపీ 37టిసి 5799 నెంబర్ గల ఫోర్స్ ట్రావెల్స్ చిత్తూరు నుండి వేలూరు వైపు వెళుతూ ముందు వెళ్తున్న ఏపీ03 టిహెచ్0540 నెంబర్ గల షేర్ ఆటోను కుడి వైపు నుండి కొనింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పల్లూరు గ్రామానికి శ్రీలేఖ ఎముకలు విరిగి తీవ్ర రక్తస్రావం జరిగింది. బుజ్జికి స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిద్దరిని ఆంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స సమయంలో గాయపడిన శ్రీలేఖ(37) మరణించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పుల్లారెడ్డి కండ్రిగ జయమ్మ, మహాదేవ రెడ్డి దంపతులపై దాడి

**కేసు నమోదు, కుటుంబ సభ్యులపై అనుమానం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ మహాదేవ రెడ్డి, జయమ్మ దంపతులపై దాడి చేసిన వారిని అరెస్ట్ ఎందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కేసులో వాస్తవాలు పరిశీలించి కుటుంబ సభ్యులు మీద, కుమారులు మీద, దొంగలు మీద, కిరాయి రౌడీలు మీద అనేక కోణాలలో కేసును విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నారు, శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి మండలం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ సాగిస్తున్నారు. పుల్లారెడ్డి కండ్రిగ, శ్రీకాళహస్తి పట్టణం ప్రైవేట్ హాస్పటల్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు, ఒకటి రెండు రోజుల్లోనే కేసు పూర్తిగా వెలుగులోకి వచ్చి విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగా భూములు, ఆర్థిక లావాదేవీలు మీద పూర్తిగా దర్యాప్తు చేస్తున్నారు, రెండు నెలలు నుండి మహదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, కుమారులకు, ఆస్తులు ఆర్థిక లావాదేవీలు, బాగా పరిష్కారాలలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తొందర్లో బయట పడతాయని గ్రామస్తులు తెలియజేశారు.





**చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

సంఘటన గురించి సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. సంఘటన స్థలాన్ని పరి శీలించిన అనంతరం, ఆయన తన సోదరుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వారు మాట్లాడుతూ ఈ దారుణమైన హత్యకు కారకులైన వారిని పోలీసులు వెంటనే గుర్తించి,చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# మామండూరు పరిధిలో 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా మామండూరు పరిధిలో 20 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వం లో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లీభాషా టీమ్ స్థానిక ఎఫ్బీఓ జాన్ శామ్యూల్‌తో కలసి బుధవారం రేణిగుంట మండలం మామండూరు నుంచి కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున కాకిరేవులపెంట వద్ద ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వారు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నా రు. వారిని మామండూరు స్థాని కులుగా గుర్తించారు. వారిని విచారించి, పరిసరాల్లో వేటుకగా ఆ ప్రాంతంలో దాచి ఉన్న 20 ఎర్రచందనం దుంగలు కను గొన్నారు. అరెస్టయిన వారితో పాటు ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. తరువాత ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.



## మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పలమనేరులో వైఎస్సార్సీపీ ఎంప్లాయిస్, పెన్షనర్స్ ఆధ్వర్యంలో సంత కాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కె. నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం పి.పి.పి. విధానం పై తప్పక పునరాలోచన చేసి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజ లు, మేధావులు, విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీ కోటి సంతకాలకు పిలుపునిస్తే అంతకు రెట్టింపుగా సంతకాల కార్యక్రమాలకు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమచంద్రా రెడ్డి ఉద్యోగస్తులు పెన్షనర్లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈఓ రవి.



**సత్యవేడు మేజర్ న్యూస్:** పట్టణంలోని దలవాయి అగ్రహారం మెయిన్ స్కూల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథక తీరుతెన్నులను స్థానిక మండల విద్యాశాఖ అధికారి రవి పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆయన మెయిన్ స్కూల్ ను సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాల అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. పిల్లలకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూడడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. భోజన నాణ్యతలో రాజీ పడొద్దు అన్నారు. అనంతరం పిల్లల హాజరు, మధ్యాహ్నం భోజనం పథకానికి సంబంధించి పాఠశాలకు అందుతున్న బియ్యం, కోడిగుడ్లు వంటి నిల్వ తదితర అధికారులను ఆయన పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెంచులక్ష్మమ్మకు పలు సూచనలు ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బ్రాంచ్ మెడల్ సాధించిన మాస్టర్ స్కూల్ విద్యార్థిని ఇషాంక




**సత్యవేడు మేజర్ న్యూస్:** రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తిరుపతి జిల్లా సత్యవేడు మాస్టర్ స్కూల్ విద్యార్థిని ఇషాంక బ్రాంచ్ మెడల్ సాధించింది. నవంబర్ 25వ తేదీన రాజమహేంద్ర వరంలో 69 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థిని ఇషాంక పాల్గొనడంతో తృతీయ స్థానాన్ని సాధించినట్టు స్థానిక కరాటే శిక్షకులు భువనేశ్వర్ పేర్కొన్నారు. అంతకు మునుపు జిల్లాస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొన్న ఇషాంక తన సత్తాను చాటడంతో రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మెడల్ సాధించిన విద్యార్థిని ఇషాంకను స్థానిక మాస్టర్ స్కూలు అధినేత శ్రీనివాసులు రెడ్డి గురువారం అభినందించారు.

## నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తడ ఎస్సీ సెల్ అధ్యక్షుడు



**తడ మేజర్ న్యూస్:** మాజీ తిరుపతి ఎంపీ, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం నాయుడుపేటలోని ఆయన నివాసము నందు తడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కే చెంచురామయ్య ఆయనను కలిసి శాలువాలు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన జరుపుకున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్ళ, ఆయురారోగ్యాలతో ఆనందమైన జీవితం గడపాలని పార్టీ నాయకులంతా ఆకాంక్షించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రథసారధి, పార్టీకి పెద్ద దిక్కుగా, నాయకులకు దిక్సూచిగా నడిపిస్తున్న ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షుడు కే దాని మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి ద్వారా రూ.15.20 కోట్లతో 39.487 కి.మీల రహదారి పనులు మంజూరు

### - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో తిరుపతి, గూడూరు డివిజన్ పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.15.20 కోట్లతో 39.487 కి.మీ ల రహదారి అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులు భవనములుశాఖ పరిధిలో జీవో ఆర్ టి నంబర్ :473/తేది:10.09.2025 జీవో ఆర్ టి నంబర్: 615, తేది : 27.11.2025 మేరకు జిల్లాలో చేపట్టనున్న రహదారుల పనులను కలెక్టర్ వివరిస్తూ .. గూడూరు డివిజను పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.2 కోట్లతో ఈదులపల్లి - వీరంపల్లి కి.మీ.0/0 నుండి 4/8 వరకు, రూ.30 లక్షలతో గూడూరు - తురిమెల్ల రోడ్డు కి.మీ. 12/960 నుండి 13/447 రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. దీనితో పాటు తిరుపతి డివిజన్ పరిధిలో రూ.11 కోట్ల వ్యయం తో నాగలాపురం %-% చిన్నపాండూరు రోడ్డు కి.మీ.0/0 నుండి 19/0 వరకు, రూ.75 లక్షలతో సూళ్ళూరుపేట - సంతవేలూరు రోడ్డు కి.మీ.7/8 నుండి 19/6 వరకు, రూ.40 లక్షలతో శ్రీకాళహస్తి - ముసలిపేడు (వయా) వేదం రామాపురం రోడ్డు కి.మీ.0/0 నుండి 8/0 వరకు, రూ.39 లక్షలతో శ్రీకాళహస్తి - కాసారం - గొల్లగుంట రోడ్డు కి.మీ. 1/100 నుండి 1/800 వరకు, రూ.36 లక్షలతో శ్రీకాళహస్తి - కాసారం - గొల్లగుంట రోడ్డు కి.మీ. 1/900 నుండి 2/600 వరకు నూతన సాంకేతికత సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. ఈ పనులకు సంబంధించి టెండరు ప్రక్రియను త్వరలో పూర్తిచేసి పై పేర్కొన్న రహదారుల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ ఈ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నేతలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెలవల సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు అధికారులు ఆయనను కలిసి గజపూల మాలలు, శాలువాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో సందడి వాతావరణం నెలకొనింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, టిడిపి సీనియర్ నేత కట్టా వెంకటరమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జి వి ఆర్ నాయుడు, పసల గంగా ప్రసాద్, పెళ్ళకూరు గోపాలకృష్ణ, కుందా సొసైటీ అధ్యక్షులు పురుషోత్తం రాజు, నానబాల సుబ్బారావు, కరీంబాయి చెంచయ్య, జువ్వలపాటి మస్తాన్, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, పలుకూరు ముత్యాలయ్య, అవధానం సుధీర్ గూడూరు సుధీర్ రెడ్డి, మైలారి రాజశేఖర్, గాలి రమేష్ నాయుడు, వినుకొండ ధనుంజయ, నిత్య కృష్ణారెడ్డి, హైమ, ఆబోతుల బాబు, పలువురు నాయకులు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## చంద్రగిరి జాతరను వైభవంగా నిర్వహించాలి

### పెను పెద్దలకు గ్రామ పెద్దలకు సూచించిన ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, మేజర్ న్యూస్



చంద్రగిరి గ్రామంలో డిసెంబర్ రెండవ తేదీ నిర్వహించిన జాతరను వైభవంగా జరిపేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని చంద్రగిరి శాసనసభ్యులు కోరారు. గురువారం రాత్రి చంద్రగిరి గ్రామ దేవత మూలస్థానమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామ పిన పెద్దలతో జాతరపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి జాతర అత్యంత వైభవంగా నిర్వహించాలని చెప్పారు. గత మూడు వారాలుగా శూలం ఊరేగింపు నాలుగు బల్లుల వద్ద సాంప్రదాయ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించాలని కోరారు. గంగ జాతర సందర్భంగా చంద్రగిరి పట్టణంలోని అన్ని శాఖల ప్రభుత్వాధికారులు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్ సారించాలని కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిని కోరారు. అదేవిధంగా ఎంపీడీవో నేచర్ అధికారులతో చర్చించి జాతరకు ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కట్టిదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టాలని సీఐ సురేష్ కుమార్ కు తెలిపారు. గ్రామ పెనపెద్దలు జాతరను వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ పెద్దలు, మూలస్థానమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం రైతులకు వరం : ఎమ్మెల్యే నెలవల

**తడ మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్న దాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం రాష్ట్ర రైతులకు వరం అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం తడ మండలం లోని చేనిగుంట గ్రామంలో రైతన్నా-మీకోసం కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్యే రైతులను కలుసుకున్నారు. అనంతరం ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతన్నా-మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు.





## మహారాష్ట్ర భక్తునికి పర్స్, నగదు అప్పగింత

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు గురువారం సాయంత్రం మహారాష్ట్రం ముంబై కి చెందిన యోగేష్ దిలీప్ పాటిల్ భక్తుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంనకు విచ్చేశారు, వారి దగ్గర ఉన్న పర్సును చేయి జార్చుకున్నారు, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది గమనించి పర్సును ఎస్ పి ఎఫ్ సిబ్బంది వారికి అందజేశారు. ఎస్ పి ఎఫ్ సిబ్బంది పర్సును తనిఖీ చేయగా పర్సులో 60,000 వేల రూపాయలు నగదు, భక్తుడు ఆధార్ కార్డు లభించగా ఎస్ పి ఎఫ్ వారు మైక్ అనౌన్సెంట్ చేయించారు, మైక్ అనౌన్స్మెంట్ విన్న భక్తుడు ఎస్పీఎఫ్ వారి దగ్గరకు వచ్చి తన ఆధార్ కార్డును తన వివరాలను ఎస్ పి ఎఫ్ సిబ్బంది వారికి తెలియజేయగా ఎస్ పి ఎఫ్ సిబ్బంది వారు రికార్డు రూపంలో వ్రాయించుకొని మహారాష్ట్ర కు చెందిన భక్తుడి పర్సును దేవస్థానం ఆధికారుల సమక్షంలో భక్తునికి అందజేశారు. సదరు భక్తుడు తన పార వేసుకున్న డబ్బు, పర్సు దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ద్వారా లభించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, సెక్యూరిటీ సిబ్బంది నిజాయితీని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## మహాదేవ రెడ్డి దంపతులపై దాడి, కేసు నమోదు

**- కుటుంబ సభ్యులపై అనుమానం**

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ మహాదేవ రెడ్డి, జయమ్మ దంపతులపై దాడి చేసిన వారిని అరెస్ట్ ఎందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కేసులో వాస్తవాలు పరిశీలించి కుటుంబ సభ్యులు మీద, కుమారులు మీద, దొంగలు మీద, కిరాయి రౌడీలు మీద అనేక కోణాలలో కేసును విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నారు, శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి మండలం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ సాగిస్తున్నారు. పుల్లారెడ్డి కండ్రిగ, శ్రీకాళహస్తి పట్టణం ప్రైవేట్ హాస్పటల్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు, ఒకటి రెండు రోజుల్లోనే కేసు పూర్తిగా వెలుగులోకి వచ్చి విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగా భూములు, ఆర్థిక లావాదేవీలు మీద పూర్తిగా దర్యాప్తు చేస్తున్నారు, రెండు నెలలు నుండి మహాదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, కుమారులు, ఆస్తులు ఆర్థిక లావాదేవీలు, బాగా పరిష్కారాలలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తొందర్లో బయట పడతాయని గ్రామస్తులు తెలియజేశారు.



## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,సీనియర్ జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు లు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులకు వైభవంగా అద్వేష్టక శిలాన్యాసం

- రూ.260 కోట్లతో తిరుమల తరహాలో శ్రీవారి ఆలయం
- దేవతల రాజధాని అమరావతిలా మన రాష్ట్ర రాజధాని అమరావతి
- ప్రజలందరు ఆరోగ్యం, సంపద, ఆనందంతో జీవించాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హోమాం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు.మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకుల వేద మంత్రాలు, మంళవాయిద్యాలు, భక్తుల గోవిదంనామస్మరణల నడుమ ముఖ్యమంత్రి పునాది రాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ద్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ పవిత్రమైన సంకల్పంతో మన రాజధాని అమరావతిలో తిరుమల తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాన్ని నిర్మించాలని కృతనిశ్చయంతో పనులకు భూమి పూజ చేశామన్నారు. కృష్ణా నది ఒడ్డున శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తే అదే మనకు శక్తి నిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉండేదో, అదే తరహాలో ఇక్కడ శ్రీవారి ఆలయం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. శ్రీవారికి అప్రతిష్టపాలు చేసే ఏ పనిని చేయనని, శ్రీవారి సన్నిధిలో ఉన్నపుడు పవిత్రంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా ఓ సామాన్య భక్తునిగా శ్రీవారిని దర్శిస్తున్నానని, గతంలో తప్పు చేసిన వారిని రెండు మూడు తరాల తర్వాత శిక్ష అనుభవించేవారని, ఇపుడు ఈ జన్మలోనే శ్రీవారు శిక్షిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ ఉండగా టిటిడిలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని, తాను ముఖ్యమంత్రిగా స్విమ్స్ లో ప్రాణదానం స్కీం ను ప్రారంభించామన్నారు. 23 క్లైమోర్ బాంబులు పెట్టినా శ్రీవారు ప్రాణభిక్ష పెట్టారన్నారు. అమరావతిలో 25 ఎకరాల్లో రూ.260 కోట్లతో అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని పూర్తి చేసే బాధ్యత టిటిడి తీసుకోవాలని కోరారు. ప్రతి మనిషికి ఆరోగ్యం, సంపద, సంతోషం ఉండేలా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా 29 వేల మంది రైతులు, 33 వేల ఎకరాలను ఇచ్చిన రైతులను అభినందిస్తున్నానన్నారు. అటు తర్వాత, ముఖ్యమంత్రి అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్కరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ముఖ్యమంత్రికి శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పలువురు టిటిడి బోర్డు సభ్యులు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ నాయకుడి పై శ్రీగంధం నరికి వేశారని అక్రమ కేసు

### 14 రోజుల రిమాండ్



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ నాయకుడు తమ వ్యవసాయ పొలం లో శ్రీగంధం మొక్కలు నరికి వేశారని అటవీశాఖ అధికారులు అక్రమ కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. రొంపిచెర్ల మండలం, చిచ్చిలివారి పల్లె గ్రామపంచాయతీ, గురికివారి పల్లెకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు బాలాజీ తన వ్యవసాయ పొలంలో ముళ్ళ కంపలను తొలగించి భూమిని చదును చేసుకుంటున్నారు. అయితే ముళ్ళ కంపలలో ఉన్న 10 శ్రీగంధం మొక్కలను తొలగించారు. దీనిపై గ్రామానికి చెందిన మరో పార్టీ వారు పీలేరు స్క్వాడ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు పది మొక్కలు తొలగించినట్లు గుర్తించారు. శ్రీగంధం మొక్కలను స్వాధీనం చేసుకొని ఈ కేసును చిత్తూరు రేంజ్ ఆఫీసర్ థామస్ కు బదిలీ చేశారు. దీంతో వారు కేసు నమోదు చేసి నిందితుడిని గురువారం వాయల్పాడు కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారు. 30 సెంటీ మీటర్లు పైన ఉన్న శ్రీగంధం మొక్కలకు మాత్రమే కేసు నమోదు చేయాల్సి ఉన్న అటవీ శాఖ అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో అక్రమ కేసు నమోదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్రమ కేసు పై బాలాజీ కుటుంబ సభ్యులు మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం.

**శ్రీగంధం మొక్కలు తొలగించడం నేరమే: రేంజర్ థామస్**

వ్యవసాయ పొలాల్లో ఉన్న మొక్కలను తొలగించడం నేరమేనని చిత్తూరు అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ థామస్ అన్నారు. నిందితుడు తనకు తెలియక మొక్కలు తొలగించారని వాస్తవాన్ని గుర్తించామని తెలిపారు. అయితే అనుమతి లేకుండా మొక్కలను తొలగించడం పై కేసు నమోదు చేశామని తెలిపారు. వ్యవసాయ పొలాల్లో ఉన్న చిన్న మొక్కలను కూడా అటవీశాఖ అధికారులు అనుమతి తీసుకుని రైతులు తొలగించాలని చెప్పారు. నిందితుడిని వాయల్పాడు కోర్టులో హాజరుపరచగా జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం సాయంత్రం నగరంలోని గాంధీ రోడ్డు, దిబ రోడ్డు కూడలిలో జిజేఎం ఆటో స్టాండును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా ఏడాదికి రూ.15,000 చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆటోలకు స్టిక్కర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, స్థానిక కార్పొరేటర్ శశి కుమార్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు, సబ్సిడీలు,బీమా,నష్టపరిహారం, పంట పెట్టుబడి, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద ప్రతి రైతుకు రెండు విడతల్లో మొత్తం రూ 14,000 సహాయం అందించామనితెలిపారు. తడ మండలంలో రైతులకు వారి ఖాతాల్లోకి ఈ మొత్తం జమ అయినట్లు వివరించారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటు ఉందన్నారు. రైతులు సాగు పనులను ఎలాంటి ఆందోళన లేకుండా నిర్వహించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో బొమ్మన శ్రీధర్, కామిరెడ్డి మురళి రెడ్డి, లాయర్ సుదర్శన్, బొమ్మన ఫణి, ఎంపీడీవో శేఖర్ నాయక్ మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

